# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 10.08.2025 | 24 క్యారెట్లు 10,304.00 | కిలో వెండి 1,27,000 | 29 °C | సంపుటి:3 | సంచిక:223

www.vishalabharati.com


## ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్



- సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక విషయాలు వెల్లడించారు
- గ్రామ పంచాయతీ, సెక్రటేరియట్ అన్ని భవనాలపై సోలార్ ప్లాంట్స్
- శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు
- పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు
- ప్లాన్లు హైదరాబాద్‌కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు

2 లో



# రాజకీయ గీత దాటలేని రక్త సంబంధం

- నందమూరి బాలకృష్ణ, పురందేశ్వరి రక్షా బంధన్ వేడుకలు
- వేర్వేరు పార్టీల్లో ఉన్నా వ్యక్తిగత సంబంధాలు వదులుకోలేదు
- కొందరు రాజకీయ నేతలు మాత్రం ఈ గీతను చెరిపేసుకున్నారు
- జగన్, షర్మిల మధ్య తెగిపోయిన కుటుంబ బంధాలు
- ఆస్తుల వివాదం రావడంతో ఏపీలో రాజకీయాలు ప్రారంభించారు
- బీఆర్ఎస్ వారసులు కేటీఆర్, కవిత మధ్య కూడా పొసగడం లేదు
- కవిత రాఖీ కడతారేమో అన్న ఉద్దేశంతో హైదరాబాద్ నుంచి వెళ్లిపోయారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: రాజకీయాలు వేరు, వ్యక్తిగత సంబంధాలు లేవు. బయట రాజకీయంగా తీవ్ర విమర్శలు చేసుకుని ఎదుట పడితే కొట్టుకుంటారేమో అన్నట్లుగా మీడియా ఎదుట ప్రవర్తించే నేతలు.. ఎప్పుడైనా ఎదురుపడితే.. తమ కంటే ఆత్మీయులు, ప్రాణ స్నేహితులు ఎవరూ లేరన్నట్లుగా వ్యవహరిస్తూంటారు. అలాగే కుటుంబసభ్యులు వేర్వేరు పార్టీల్లో ఉన్నా.. తమ వ్యక్తిగత సంబంధాలను మాత్రం వదులుకోరు. కుటుంబాన్ని ఐక్యంగానే ఉంచుకుంటారు. శనివారమే నందమూరి బాలకృష్ణ, పురందేశ్వరి రక్షా బంధన్ జరుపుతున్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. బాలకృష్ణ టీడీపీలో ఎమ్మెల్యేగా ఉంటే.. పురందేశ్వరి బీజేపీలో ఎంపీగా ఉన్నారు. అయితే కొంత మంది రాజకీయ నేతలు

... మిగతా 2 లో







- తనను ఎన్నో ఇబ్బందులు పెట్టిన వారిని ఏమి చేయడం లేదు
- ఆయన ప్రత్యర్థులపై రేవంత్ రెడ్డి జాలి చూపిస్తున్నారు
- పరిస్థితి ఇలా అయిపోయిందనే వేదన పడే పరిస్థితి కల్పిస్తున్నారు
- కేసీఆర్ కుటుంబానికి చర్లపల్లిలో ఇళ్లు కట్టిస్తా అని అన్నారు
- ఆయన ఫైర్ కు కారణం ఉందని అనుకుంటారు విశ్లేషకులు
- కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ పూర్తిగా మారిపోయారు
- అరెస్టులు చేసే అవకాశం వచ్చినా ఎవర్నీ చేయడం లేదు

శత్రువు చేతిలో చచ్చిపోవడం వీరత్వం అవుతుంది కానీ.. ఆ శత్రువు చూసి జాలిపడటం అనేది మానసికంగా చంపేస్తుంది. కుంగి కృశించిపోయేలా చేస్తుంది. అందుకే.. ఓటమి తప్పదని తేలిపోయినప్పుడు దయచేసి నన్ను చంపెయ్.. ఈ ఓటమిని, నీ జాలిని నేను తట్టుకోలేను అనే అనే డైలాగులతో ఉన్న క్లైమాక్సులు ఉన్న సినిమాలు చాలా వచ్చాయి. రాజకీయాల్లో పండిపోయిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఇదే కాన్సెప్ట్ ను అమలు చేస్తున్నారు. తనను ఎన్నో ఇబ్బందులు పెట్టిన వారిని ఏమీ చేయకుండా వదిలేస్తూ.. అలాగే వ్యవహరిస్తున్నారు. ఆయన ప్రత్యర్థులు తమపై రేవంత్ చూపిస్తున్న జాలి చూసి.. తమ పరిస్థితి ఇలా అయిపోయిందా అని వేదన పడే పరిస్థితి కల్పిస్తున్నారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో

# రేవంత్ స్టైలే వేరబ్బా..!

### సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఇదే కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నారు

2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.. ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారు. ఇక.. తాజాగా బీజేపీలోకి వెళ్లేందుకు కొందరు గులాబీ నేతలు సిద్ధమయ్యారు. వరుస కేసులతో బీఆర్ఎస్ అధినాయకత్వం చిక్కుల్లో ఉంది. రాజకీయంగా పట్టు సాధించేందుకు కాంగ్రెస్.. బీజేపీ నేతలు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ముఖ్యనేత రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నట్లు వెల్లడించారు.

మాజీ మంత్రి మల్లారెడ్డి రాజకీయ భవిష్యత్ ఆసక్తికర వ్యాఖ్యలు

... మిగతా 2 లో

# బీఆర్ఎస్‌కు మల్లారెడ్డి గుడ్ బై..?

- తెలంగాణ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి
- పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.. ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారు
- తాజాగా బీజేపీలోకి వెళ్లేందుకు కొందరు గులాబీ నేతలు సిద్ధమయ్యారు
- వరుస కేసులతో బీఆర్ఎస్ అధినాయకత్వం చిక్కుల్లో ఉంది
- కాంగ్రెస్, బీజేపీ నేతలు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు
- మాజీ మంత్రి మల్లారెడ్డి రాజకీయ భవిష్యత్ ఆసక్తికర వ్యాఖ్యలు
- తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు

# కేటీఆర్‌కు కేసులను ఎదుర్కొనే దమ్ములేదు: బండి సంజయ్



విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసులు ఇవ్వడంపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. నేను ఏం తప్పు చేప్పిన? సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు

... మిగతా 2 లో

- కేటీఆర్ లీగల్ నోటీసులు ఇవ్వడంపై బండి సంజయ్ స్పందించారు
- సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు
- రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో కేసీఆర్ చెబితేనే ట్యాపింగ్ చేశారన్నారు
- నోటీసులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్, కేటీఆర్ జైల్లోనే ఉంటారు
- నోటీసులిస్తే ఏం చేయాలో తనకు తెలుసని బండి సంజయ్ అన్నారు
- కేటీఆర్‌కు నేరుగా ఎదుర్కొనే దమ్ములేదన్నారు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో గుడికి వచ్చి ప్రమాణం చేయాలన్నారు

2 లో



- రక్షాబంధన్ వేడుకలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి
- ఏపీ, తెలంగాణ సీఎంలతో పాటుగా మంత్రులు శుభాకాంక్షలు చెప్పారు
- మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్‌కు రాఖీ కట్టారు
- రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములే అని సీఎం అన్నారు
- మంత్రి పొన్నం ప్రభాకర్, వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు
- ప్రభాకర్ పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

# సీతక్క కాళ్లు మొక్కిన పొన్నం..!

విశాలభారతి, స్టేట్ బ్యూరో: రక్షాబంధన్ వేడుకలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. అనురాగానికి.. ఆప్యాయతకు ప్రతిరూపంగా నిలిచే రాఖీకి ప్రత్యేకత ఉంది. పలువురు ప్రముఖులు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ, తెలంగాణ సీఎంలతో పాటుగా మంత్రులు రక్షాబంధన్ వేళ శుభాకాంక్షలు చెప్పారు. మంత్రి సీతక్క సీఎం రేవంత్ కు రాఖీ కట్టారు. మంత్రుల క్వార్టర్స్ లో పొన్నంకు సీతక్క రాఖీ కట్టగా.. ప్రభాకర్ పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

2 లో

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
10.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# అన్న చెల్లెల అనుబంధానికి ప్రతిక రక్ష బంధన్



**మేడిపల్లి, విశాలభారతి:** రక్ష బంధన్ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తన నివాసంలో డాక్టర్ సరిత బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, తోటకూర శ్రవణ్ యాదవ్‌కు రాఖీ కట్టారు.

# రేవంత్ స్టైలే వేరబ్బా..!



**కేసీఆర్ అరెస్ట్ ఉండదు...**

" కేసీఆర్..కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ కుటుంబానికి చర్లపల్లిలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తా. నువ్ లేకపోతే నీ కొడుకుని అయినా లోపల వేస్తా " అనే డైలాగులు రేవంత్ నోటి వెంట ఎన్నిసార్లు వచ్చాయో చెప్పడం కష్టం. రేవంత్ రెడ్డిని.. కేసీఆర్ పెట్టిన ఇబ్బందులు గుర్తు ఉన్న వారికి.. ఆయన ఫైర్ కు కారణం ఉందని అనుకుంటారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ పూర్తిగా మారిపోయారు. అరెస్టులు చేసే అవకాశం వచ్చినా ఎవర్నీ చేయడం లేదు. కేటీఆర్ కు సుప్రీంకోర్టులోనూ ఊరట లభించకపోయినా అరెస్టు చేయలేదు. ఇప్పుడు కేసీఆర్ నూ అరెస్టు చేయడం లేదు. అరెస్టు ఉండదని కూడా చెబుతున్నారు.

**అది జాలి కాదు రేవంత్ చేస్తున్న మానసిక హింస...**

ఎన్నికల ఫలితాలను కేసీఆర్ జీర్ణించుకోలేకపోయారని నేరుగా గవర్నర్ కు రాజీనామా పత్రం ఇవ్వడానికి కూడా ఇష్టపడకపోవడంతోనే అందరికీ అర్థమైంది. రేవంత్ సీఎం అవడం ఆయన అసలు అంగీకరించలేకపోతున్నారన్నది బహిరంగసత్యం. అలాంటి సీఎం.. తాను ఆస్పత్రిలో చేరితే.. క్షేమం కోసం వచ్చి పరామర్శించారు. మరోసారి ఆస్పత్రిలో చేరినప్పుడు ప్రభుత్వం తరపున పర్యవేక్షణ చేశారు. అప్పుడు అక్రమాలు జరిగినా అరెస్టు చేయబోనని చెప్పారు. ఫామ్ హౌస్‌లోనే ఆయన జైలు బతుకు బతుకుతున్నారని తేల్చారు. కేసీఆర్ ను ఓడించడమే పెద్ద శిక్ష అనేశారు. ఇలా తను చిన్న పురుగులా చూసిన తన ప్రత్యర్థి తనను ఇలా చూడటం ఎవరైనా భరించగలరా ?. రేవంత్ నేరుగా టార్గెట్ చేయడం కన్నా.. ఇలా రాజకీయంగా జాలి చూపించి దెబ్బతీయడం రేవంత్ స్టైల్ అనుకోవచ్చు.

**పగ, ప్రతీకారాల్లో కొత్త పద్ధతి...**

రేవంత్ కు అధికారం వచ్చినా ప్రత్యర్థులపై చర్యల విషయంలో దూకుడు లేదు. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కానీ ఆయన ప్రతీకారం తీర్చుకోవడం లేదని ఎవరూ అనుకోవడం లేదు. ఆ ప్రతీకారం అభ్యంతరకరంగా కూడా లేదు. ప్రజలు వ్యతిరేకించేలా లేదు. ఇంకా చెప్పాలంటే.. దాన్ని ప్రతీకారం అనుకోవడం లేదు. కానీ ప్రత్యర్థుల్ని ఎలా హింస పెట్టాలో అలా పెడుతున్నారు. అధికారం ఉందని నేరుగా చర్యలు తీసుకుంటే .. వాళ్లపై జాలి కలుగుతుంది. ప్రజల్లో సానుభూతి వస్తుంది. అలాంటిది రాకుండా .. తానే మంచివాడ్నని అనిపించుకుని తన ప్రత్యర్థులపై పగ తీర్చుకోవడం రేవంత్ స్టైల్. రాజకీయాలకు కొత్త నడక నేర్పుతున్నట్లే అనుకోవచ్చు.

# కేటీఆర్‌కు కేసులను ఎదుర్కొనే దమ్ములేదు: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

కదా? ఆమెకు లీగల్ నోటీసులిస్తారా? రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా? ఆ విషయం కోర్టు ముందుంది. ఆయనకు నోటీసులిస్తావా? అసలు నోటీసులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్, ఆయన కొడుకు ఎప్పటికీ జైల్లోనే ఉంటారని అన్నారు. వాళ్లు తిట్టని తిట్లు లేవు. మాట్లాడని బూతుల్లేవు. చేయని తప్పులు లేవు. జరపని అవినీతి లేదు... నోటీసులిస్తే.. ఏం చేయాలో తనకు తెలుసని బండి సంజయ్ అన్నారు.

ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర్ఖత్వం లేదని విమర్శించారు. ఆ నోటీసులకు భయపడే వ్యక్తిత్వం నాది. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు పోయి వచ్చినోడినని గుర్తు చేశారు.

ఏ గుడికి అంటే ఆ గుడికి నా కుటుంబంతో సహా వస్తా... నువ్వు కూడా నీ భార్యా, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వస్తావా? వచ్చి ఫోన్ ట్యాపింగ్ తో నాకు సంబంధం లేదు? అని ప్రమాణం చేయిస్తావా?... నువ్వు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు నేను, నా కుటుంబ సభ్యులంతా ప్రమాణం చేస్తాం. నీకు ఆలయంపై నమ్మకం లేదంటే మసీదు, చర్చికైనా వెళదాం. ప్రమాణానికి సిద్ధమా? నా సవాల్ కు స్పందించాలని కోరుతున్నానన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి. ఎందుకంటే ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు. అయినా మీరు ఇంకా ఎట్లా బీఆర్ఎస్ లో ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు.

ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో మాకు స్పష్టత ఉంది. ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ. ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుంది. అట్లాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ



నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించింది. ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశం... ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హెూంశాఖ నిబంధనలకు విరుద్ధం. ఎందుకంటే ఎస్ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారని గుర్తు చేశారు. ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హెూంశాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్ గా నియమించారు. అట్లాగే జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ పోలీసులు ఆధారాలతోసహా వెల్లడించారు. జడ్జీలకు నోటీసులిచ్చి పిలిచి స్టేట్ మెంట్ రికార్డ్ చేసే అధికారం సిట్ కు ఉందా? అది జరిగే పనికాదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రుల ఫోన్లను కూడా గత ప్రభుత్వం ట్యాప్ చేసింది. ఆ ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయన్నారు.

భార్యభర్తల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు మీరు. అసలు ఎస్ఐబీ దేని కోసం పనిచేయాలి? మావోయిస్టుల కదలికల కోసం పనిచేయాలి కదా? ఎంతో మంది ఎస్ఐబీ అధికారులు మావోయిస్టుల చేతిలో బలయ్యారని తెలియదా? అని ప్రశ్నించారు. సిట్ అధికారులపై మాకు నమ్మకం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు, ఫార్ములా ఈ రేసుసహా అనేక కేసుల్లో విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరుతున్నానన్నారు.

# రాజకీయ గీత దాటలేని రక్త సంబంధం

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం ఈ గీతను చెరిపేసుకున్నారు. వ్యక్తిగత జీవితంలో రాజకీయాలను కలిపేసుకుని తమకు వ్యతిరేకిస్తున్న కుటుంబసభ్యులను దూరం చేసుకున్నారు.

**జగన్, షర్మిల మధ్య తెగిపోయిన కుటుంబ బంధాలు...**

వైఎస్ జగన్ జైలులో ఉన్నప్పుడు వైఎస్ షర్మిల రెండు తెలుగురాష్ట్రాల్లో మూడు వేల కిలోమీటర్ల వరకూ పాదయాత్ర చేశారు. అయితే ఆమెకు పార్టీలో ఎలాంటి పదవి ఇవ్వలేదు. అలాగే ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవి ఇవ్వలేదు. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వలేదు. ఈ విషయంపై షర్మిల కుటుంబంలో ఎప్పుడైనా ప్రశ్నించారో లేదో తెలియదు కానీ తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారు. జగన్ అన్నకు ఇబ్బంది లేకుండా తెలంగాణ లో పార్టీ పెట్టుకున్నారు. అయితే జగన్ తో ఆస్తుల వివాదం రావడంతో ఏపీలో రాజకీయాలు ప్రారంభించారు. తనపైనే రాజకీయాలు చేస్తుందా అన్న కోపంతో జగన్ ఆమెతో మాట్లాడటం మానేశారు. ఎంతగా అంటే.. చివరికి షర్మిల కుమారుడు.. అంటే మేనల్లుడు పెళ్లికి కూడా జగన్ వెళ్లలేదు. ఎప్పుడైనా ఇంటికి పిలిచి కొత్తబట్టలు పెట్టడం సంప్రదాయాలను కూడా పాటించలేదు. ఇద్దరి మధ్య ముఖాలు కూడా చూసుకోనంత దూరం పెరిగింది. గతంలో రాఖీ పండుగ వద్ద అన్నా, చెల్లెళ్ల మధ్య అనుబంధాన్ని వైసీపీకి చెందిన నేతలు, మీడియా హైలెట్ చేసేది. ఇప్పుడు షర్మిల ప్రస్తావన కూడా రావడం లేదు. రాజకీయం పూర్తిగా వ్యక్తిగతంగా తీసుకోవడం వల్ల.. వారి మధ్య దూరం పెరిగింది.

**కేటీఆర్, కవిత మధ్య పెరిగిన దూరం...**

తెలంగాణలో మరో కీలకమైన పార్టీ అయిన బీఆర్ఎస్ వారసులు అయిన కేటీఆర్, కవిత మధ్య కూడా ఇటీవలి కాలంలో పొసగడం లేదు. వ్యక్తిగత సంబంధాలు బాగుండాలి. కానీ రాజకీయంగా కవిత తీసుకున్న నిర్ణయంతో



కేటీఆర్ .. కవిత విషయంలో అంత సానుకూలంగా లేరు. ఇటీవల కేటీఆర్ పుట్టిన రోజు నాడు కవిత సోషల్ మీడియాలో హ్యాపీ బర్త్ డే కేటీఆర్ అన్నా అని ఆప్యాయంగా ట్వీట్ పెట్టారు. కానీ కేటీఆర్ నుంచి రిప్లయ్ లేదు. కానీ కవిత కుటుంబ పరంగా మాట్లాడాల్సి వచ్చినప్పుడు ఎప్పుడూ వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. కానీ రాజకీయంగా మాత్రం వ్యతిరేకిస్తున్నారు. అందుకే కేటీఆర్ దూరం పెట్టారు. రాఖీ పండుగ రోజు.. కవిత వచ్చి రాఖీ కడతారేమో అన్న ఉద్దేశంతో హైదరాబాద్ నుంచి వెళ్లిపోయారని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. ఇక్కడ కూడా వ్యక్తిగత , కుటుంబ అంశాలకు రాజకీయాన్ని కలుపుకోవడంతో గ్యాప్ వచ్చేసింది.

**కుటుంబాలు కలిసి ఉంటేనే బలం...**

ప్రాంతీయ పార్టీల్లో కుటుంబాల ఆధిపత్యం ఉంటుంది. ఆ కుటుంబాల్లో విబేధాలు వస్తే పార్టీలపైనే ప్రభావం పడుతుంది. ఇప్పుడు బీఆర్ఎస్, వైసీపీల మధ్య అదే సారూప్యత కనిపిస్తోంది. ఆ పార్టీలో ఇద్దరు కీలక నేతలు చెల్లెళ్లను దూరం పెట్టడం వల్ల గందరగోళం పరిస్థితులు ఏర్పడ్డాయి. వైసీపీ అధినేతకు పోటీగా షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలి బాధ్యతలు తీసుకున్నారు. కవిత కూడా రేపోమాపో సొంత పార్టీ పెట్టుకోబోతున్నారు. అప్పుడు మరింతగా వారి మధ్య దూరం పెరిగే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్‌కు మల్లారెడ్డి గుడ్ బై..?

(మొదటి పేజీ తరువాయి)

చేసారు. తాను రాజకీయంగా పార్టీ మార్పు పైన చర్చ జరుగుతుందని. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు మల్లారెడ్డి. తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని సంచలన వ్యాఖ్యలు చేసారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు.

మల్లారెడ్డి ప్రముఖ విద్య వేత్తగా గుర్తింపు పొందారు. టీడీపీ నుంచి మల్కాజ్ గిరి ఎంపీగా పని చేసారు. 2016లో టీడీపీ నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి ప్రస్తుతం ఉన్న బీఆర్ఎస్ పార్టీలో చేరారు. టీఆర్ఎస్‌లో చేరిన తర్వాత 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆయన మేడ్చల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. దీంతో 2019లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తన మంత్రివర్గంలో మల్లారెడ్డికి స్థానం కల్పించారు. ఇక, 2023 లో బీఆర్ఎస్ ఓడిన తరువాత పలు సందర్భాల్లో మల్లారెడ్డి పార్టీ వీడుతున్నారనే ప్రచారం సాగింది. ఆయన సంస్థల్లో ఐటీ సోదాలు జరిగాయి. కాగా, మల్లారెడ్డి కుటుంబ సభ్యులు బీజేపీతో టచ్ లోకి వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. కాగా.. మల్లారెడ్డి ఇక తాను రాజకీయంగా రిటైర్ అవుతున్నట్లు స్పష్టత ఇచ్చారు.





# 65వ యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మునుగోడు, విశాలభారతి:** 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ మా ఆఫీస్ లో జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక్కలాగా యువజన కాంగ్రెస్ పార్టీ విభాగం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యువజన విభాగం ఎప్పుడు ముందుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన విభాగం కృషి ఎనలేనిది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బానబోయిన రాము యాదవ్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ, మునుగోడు మండల యూత్ అధ్యక్షులు బెల్లి పూర్ణచందు, పాలకూరి మహేష్ దుబ్బ ప్రభాకర్ ఈద పవన్ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విడదీయని అనుబంధం రాఖీ పండుగ

**దేవరుప్పుల, విశాలభారతి:** రక్షాబంధన్ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ళు తోబట్టువులకు పవిత్రమైన పండగ ప్రతి ఆడబిడ్డ కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు రాఖీ పండుగ మనం ఈరోజు అంటె శ్రావణమాసంలో జరుపుకుంటాము. రాఖీ అంటే తోబుట్టువుల రక్షణ అని అర్థం. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టిఆశీర్వాదం తీసుకోని జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని, ఎల్లవేళలా తోబుట్టువుకు అండగా రక్షణగా ఉండాలని, ఆకాంక్షిస్తారు, రాఖీ పండుగను కుటుంబ సభ్యులు ఎంతో అంగరంగవైభవంగా జరుపుకుంటారు, పుట్టినప్పటి నుండి చనిపోయేంతవరకు విడిపోని బంధం ఈ రక్షాబంధన్, కష్టమైన సుఖమైన అన్న చెల్లెలకు తోడుండి సంతోషంగా ఉండాలని, కోరేవాడే నిజమైన అన్న, తమ్ముళ్ల అనుబంధం ఇలాంటి సంతోషంతో ఎంతో ఆప్యాయతలతో రాఖీ పండుగ జరుపుకుంటారు.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, SPDCL సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు.

అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్‌లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని చెప్పారు. కలెక్టరేట్లలో ఏమైనా మంచి డిజైన్లు ఉంటే కనుక వాటిని హైదరాబాద్ కు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన సూచించారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్స్...**

గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామన్నారు. వాటి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపించారు. అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫీసుకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై తెలంగాణ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు సూచించారు.

**నల్లమల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం..**

గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసింది. ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్లకు భట్టి విక్రమార్క వివరించారు. నల్లమల డిక్లరేషన్‌లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించాం. ఈ ఆగస్టు నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలోప్రభుత్వం ఉంది. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కనుక కలెక్టర్లు దీనిపై సత్వరం స్పందించి వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఏమైనా సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు, REDCO VC&MD ని సంప్రదించాలని' కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# సీతక్క కాళ్లు మొక్కిన పొన్నం..!

మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పారు. రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సాధికారతతో సహా కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. మహిళల రక్షణ, భద్రత, అభివృద్ధి, సంక్షేమంలో రాజీలేదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
10.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కుల మతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమి



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
కుల మతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని రాఖి పండుగ సందర్భంగా అన్నచెల్లెలా అనుబంధం అక్క తమ్ముడు మధ్య ఆప్యాయతకు ప్రతీకగా అత్యంత వైభవంగా రాఖీ పండుగను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దండెం బ్రదర్స్ దండెం నరసింహా రెడ్డి , తాజా మాజీ కౌన్సిలర్ దండెం కృష్ణ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు దండెం రాంరెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన వారి సోదరీమణులు నాతాల స్వరూపా రెడ్డి , గుజ్జ మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రోడ్డుపై వెళ్తున్న ఓ బైకును డీసీఎం వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మండలం తొండుపల్లి గ్రామానికి చెందిన మంచెర్ల సిద్దులు, గీత దంపతులు. సిద్దులు ఉదయం తొండుపల్లి నుండి శంషాబాద్‌కు తన బైక్ పై బయలుదేరాడు. తొండుపల్లి బస్టాప్ దగ్గరకు చేరుకోగానే డీసీఎం వాహనం డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి బైకును ఢీకొట్టాడు. సిద్దులు జాతీయ రహదారి 44 రోడ్డుపై పడిపోవడంతో తల, చేతులకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న గీత ఘటన స్థలానికి చేరుకుంది. డీసీఎం డ్రైవర్ పేరు రంజన్ సింగ్ గా గుర్తించారు. అతనిపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మహిళా నాయకురాళ్లు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం ఉదయం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క, తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధు యాష్కి గౌడ్ కి తన నివాసంలో రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. వారి కుటుంబ సభ్యులుతో కలిసి మాట్లాడి అనుబంధం, ఆత్మీయతను పంచుకున్నారు. అంతేకాకుండా మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద , వరంగల్ మేయర్ గుండు సుధారాణి , బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు , ఇందిరా శోభన్, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డిలు రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



## సురేందర్ నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సంస్కృత దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, విశాలభారతి:**
తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వర వేదాంతం వర్ధిని సంస్కృత కళాశాల,పాఠశాల ప్రపంచ అంతర్జాతీయ సంస్కృత దినోత్సవం, హయగ్రీవ జయంతి, శ్రవణ నక్షత్రం రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ సురేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జంపన ప్రతాప్, జర్నలిస్టులు నాగరాజ్ మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
మియాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద సేవా సంఘం వృద్ధుల ఆశ్రమంలో మెడికవర్ హాస్పిటల్స్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సీ.జీ. మరియు ప్యాప్స్మియర్ ( గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ భార్గవ్ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ అబ్రహం లింకన్ (ఆంకాలజిస్టు), డాక్టర్ షమీర్(కౌ డెంటల్) తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం" కావున, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం,యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్, సేవకుడు వెంకట్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్ మరియు హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో వృద్ధులు మరియు పిల్లలకు 90 మందికి వైద్యసేవఅందించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.

# బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే పూర్తిచేయాలి



**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్**

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సైదులు ఆధ్వర్యంలో సిపిఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ సిపిఎం పోరుబాట కార్యక్రమంలో పాల్గొని తదనంతరం వారు మాట్లాడుతూ నేలపట్ల గ్రామంలో మాట్లాడుతూ నేలపట్ల వర్కట్పల్లి గ్రామాల మధ్యలో ఉన్న ఈదుల వాగు బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని ఆ గ్రామాల ప్రజలు అనేక ప్రమాదాల గురవుతూ మొన్న వర్షానికి వరదలో కొట్టుకుపోయిన బైకులు కార్లు ఆ గ్రామాలలో ఉన్న ప్రజలు రైతులు విద్యార్థులు ఆ వాగు దాటలేక పిల్లలు స్కూల్కు వెళ్లలేక రైతులు పొలాల కాడికి వెళ్లలేక అనేక రకంగా ఇబ్బంది గురవుతున్నారు. అదేవిధంగా నేలపట్ల సంగెం రోడ్డు మధ్యన ఉన్న నాణ్యతలేని బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల ఆ బ్రిడ్జి మొన్న వర్షానికి కొట్టుకపోవడం జరిగింది. అదేవిధంగా మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ తక్షణమే బోనగిరి ఎమ్మెల్యే మునుగోడు ఎమ్మెల్యే వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకొని వలిగొండ చౌటుప్పల మండలాల మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ రోడ్డు సమస్యను జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ కోరుతున్నారు. నేలపట్ల వర్కట్పల్లి సంగెం నేలపట్ల బ్రిడ్జి రోడ్డు సమస్యను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించి ఈ గ్రామాల సమస్యలను పరిష్కరించాలని ఎండి జాంగిర్ విజ్ఞప్తి చేసారు. ఎమ్మెల్యేలు అధికారులు స్పందించని పక్షంలో ఆ గ్రామాల ప్రజలను సమీకరించి చౌటుప్పల్ ఆర్ డి ఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,రాగిరి కిష్టయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్,మండల కమిటీ సభ్యులు యనమల సంజీవ,శాఖ డబ్బుట్టి బక్కయ్య, మాజీ ఎంపీటీసీ బత్తుల శంకర్, సీనియర్ నాయకులు బుట్టి కృష్ణ, గుర్రం కృష్ణ,డివైఎఫ్ఐ బత్తుల వేణు, ఇట్టగోని మల్లేశం, డబ్బుటి భాను, యనమల్ల నవీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 65వ యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కూకట్ పల్లి, విశాలభారతి:**
65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ శ్రీహరి నగర్ కాలనీలో పూల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కలికోట శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక్కలాగా యువజన కాంగ్రెస్ పార్టీ విభాగం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యువజన విభాగం ఎప్పుడు ముందుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన విభాగం కృషి ఎనలేనిది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరిఫ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు సుల్తాన్, కూకట్‌పల్లి జనరల్ సెక్రటరీ శ్రవణ్, అఫ్జర్, పవన్, చిన్నా, విక్రమ్, అంజి మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం ఎంతో గొప్పది



- క్లే పాట్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రియాంక నవీన్
- రెండు వందల మందికి పంపిణీ

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పదని క్లే పాట్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రియాంక నవీన్ పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ హైదర్గూడలో శనివారం భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం సుమారు 200 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా క్లే పాట్ నిర్వాహకురాలు ప్రియాంక నవీన్ మాట్లాడుతూ.. ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పది అన్నారు. మున్ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ప్రియాంక నవీన్ తెలియజేశారు.

## చివరి శ్వాస వరకు విడదీయని అనుబంధం ఈ రాఖీ పండుగ

**కులమతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమి**



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రక్షాబంధన్ తోబట్టువులకు పవిత్రమైన పండగ ప్రతి ఆడబిడ్డ కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు "రాఖీ" పండుగ శ్రావణమాసంలో జరుపుకుంటారు, సోదర సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తుచేస్తుంది,రాఖీ అంటే రక్షణ అని అర్థం. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టిఆశీర్వాదం తీసుకోని జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తారు, రాఖీ పండుగను కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఎంతో వైభవంగా జరుపుకుంటారు, పుట్టినప్పటి నుండి చనిపోయేంతవరకు విడిపోని బంధం ఈ రక్షాబంధన్ కష్టమైన సుఖమైన అన్న చెల్లెలకు తోడుండి ముందుకు ధైర్యం చెప్పి ముందుకు నడిపే వాడే అన్న, చెల్లెకు ఏ కష్టం వచ్చినా చెల్లె కళ్ళల్లో నీళ్లు వచ్చిన తట్టుకోలేని అన్న, అక్క చెల్లి సంతోషంగా ఉండాలని కోరేవాడే నిజమైన అన్న, అందరూ సుఖసంతోషాలతో కుల మతాలకు అతీతంగా ఎంతో ఆప్యాయతలతో రాఖీ పండుగ జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం
10.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రాఖీ కట్టించుకుంటున్న చైర్మన్ చిలుక

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తన సోదరీమణులతో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కి అనాజ్ పూర్ గ్రామంలోని అతని స్వగృహంలో "రాఖీ" కట్టి ఆశీర్వదించిన అతని సోదరీమణులు మమత రెడ్డి,రూప రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**వాజేడు, విశాలభారతి:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెరుకూరు సెంటర్‌లో ఈరోజు ఘనమైన వేడుకలు జరిగాయి. గ్రామ ప్రజల ఉత్సాహం, యువత ఉల్లాసం, పెద్దల ఆశీర్వాదాలతో ఈ వేడుక పండుగ వాతావరణంలో సాగింది. కార్యక్రమానికి పీసా మొబైలెజర్ గొంది. మల్లికార్జున రావు ముందుండి అన్ని కార్యక్రమాలను సమన్వయం చేస్తూ విజయవంతంగా నడిపించారు. జెండా ఎగరేసిన వెంటనే గ్రామ యువత, మహిళలు, విద్యార్థులు గజాతీయ గీతం ఆలపించారు. తరువాత గ్రామ పెద్దలు మరియు ప్రముఖులు ఆదివాసీ సమాజ చరిత్ర, సంప్రదాయాలు, ఆచారాల ప్రాధాన్యం విద్యార్థులకు వివరించారు. ఆదివాసీ వీరులు కొమరం భీమ్, టాంటియా భీల్ తదితరుల త్యాగాలను స్మరించి, వారి స్ఫూర్తిని యువత అనుసరించాలని పిలుపునిచ్చారు. సాంప్రదాయ నృత్యాలు, పాటలు, వేషధారణలతో ఆదివాసీ సంస్కృతిని సజీవంగా ఉంచాలని విద్యార్థులు, యువత ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

పాటలు, నృత్యాలు, నినాదాలు, ఆదివాసీ సాంప్రదాయ వేషధారణలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొంది. గౌరిబాబు, యాలం. వెంకటేశ్వర్లు, కుర్సం. లక్షణ్ రావు, సోనాప. మహేష్, యాలం. నరేష్, పీర్ల. రాంబాబు, పూనెం. రామకృష్ణ, గొంది. ప్రసాద్, పాయం. ప్రసాద్, వాసం. జనార్దన్, వాసం. సంతోష్, కోరం. మనోజ్ కుమార్, అట్టం. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భానోత్ రణశ కుటుంబంలో రాఖీ వేడుకలు



**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామ పంచాయతీలో రాఖీ పౌర్ణమి పండుగను ఈసారి ప్రత్యేకంగా, కుటుంబ సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. బానోత్ రణశ మనవళ్లు విజయ్ నాయక్, కృష్ణ నాయక్, మోహన్ నాయక్, సుమన్ నాయక్‌తో పాటు ముని మనవళ్లు వంశీకృష్ణ, మౌనిక, అరవింద, అంజలి, వరుణ్, సాత్విక, మహేష్, వర్షితుఅందరూ కలిసి ఒకే చోట చేరి ఆనంద వాతావరణాన్ని నెలకొల్పారు. ఉదయం నుంచే పండుగ సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఇంటి ఆవరణను పూలదండలు, మగ్గు రంగులతో అందంగా అలంకరించగా, గాలిలో తీపి వాసనలు వెదజల్లేలా బొబ్బట్లు, లడ్డు, పాయసం వంటి వంటకాలు సిద్ధం చేశారు. సోదరీమణులు సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతూ సోదరుల చేతికీ పవిత్రమైన రాఖీ కట్టి, వారి ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. సోదరులు రాఖీ కట్టిన అక్కలకు బహుమతులు అందజేస్తూ, ఎల్లప్పుడూ రక్షణ వలయంలా ఉండబోతామనే హామీ ఇచ్చారు. పెద్దలు పిల్లలకు పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, రాఖీ అనేది కేవలం ఒక నూలు దారముకాదు, అది మనసుల బంధాన్ని బలపరచే పవిత్రమైన సంకేతం అని చెప్పారు. చిన్నారులు ఆట పాటలతో, నవ్వులతో అందరినీ అలరించారు. సాయంత్రం వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, కుటుంబ సమూహ ఫొటోలు, చర్చలు సాగి, పండుగ సందడి మరింత ఉత్సాహాన్ని నింపింది. చివరగా, అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ "మన బంధాలు ఇలాగే తరతరాలకు నిలవాలి" అని అందరూ ఆకాంక్షలు వ్యక్తం చేశారు.

## వైభవంగా ఉపాకర్మ



**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శ్రీ లక్ష్మీ గణపతి బ్రాహ్మణ సంఘం చందానగర్ శాఖ ఆధ్వర్యంలో శ్రావణ మాస పౌర్ణమిని పురస్కరించుకుని ఉపాకర్మ కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని సాయి కీర్తి ఎస్టేట్స్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ వేదోక్త ఉపాకర్మ కార్యక్రమాన్ని 50 మంది వరకు హాజరయ్యారు. పది మంది నూతనంగా ఉపనయనం పూర్తి చేసుకున్న వటువులకు ముంజి విడుపు కార్యక్రమంతో పాటు మరో 40 మంది బ్రాహ్మణులు వేదోక్త ప్రకారంగా నూతన యజ్ఞోపవీతధారణను నిర్వహించారు. వేద పండితుడు, ఘనాపాటి హరి సీతారామ మూర్తి వేదమంత్రాలతో హెూమం, పూర్ణాతి వంటి క్రియలతో ఈ ఉపాకర్మ క్రతువును శాస్త్రబద్ధంగా పూర్తి చేయించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వేద విజ్ఞానాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు అందించేందుకు అందరూ కృషి చేయాలని, స్వీయ నియమ నిబంధనలను తూచా తప్పకుండా ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శ్యామలరావు,కార్యదర్శి శేషగిరిరావు, కోశాధికారి శశిభూషణ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## త్రిపుర గవర్నర్ ను కలిసిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** శనివారం రోజు ఉదయం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ సమీకరణలపై చర్చించినట్లు ఎమ్మెల్సీ అంజి రెడ్డి , హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి భాజపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## భానోత్ రణశ కుటుంబంలో రాఖీ వేడుకలు

**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామ పంచాయతీలో రాఖీ పౌర్ణమి పండుగను ఈసారి ప్రత్యేకంగా, కుటుంబ సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. బానోత్ రణశ మనవళ్లు విజయ్ నాయక్, కృష్ణ నాయక్, మోహన్ నాయక్, సుమన్ నాయక్‌తో పాటు ముని మనవళ్లు వంశీకృష్ణ, మౌనిక, అరవింద, అంజలి, వరుణ్, సాత్విక, మహేష్, వర్షితుఅందరూ కలిసి ఒకే చోట చేరి ఆనంద వాతావరణాన్ని నెలకొల్పారు. ఉదయం నుంచే పండుగ సన్నాహాలు ప్రారంభమ య్యాయి. ఇంటి ఆవరణను పూలదండలు, మగ్గు రంగులతో అందంగా అలంకరించగా, గాలిలో తీపి వాసనలు వెదజల్లేలా బొబ్బట్లు, లడ్డు, పాయసం వంటి వంటకాలు సిద్ధం చేశారు. సోదరీమణులు సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతూ సోదరుల చేతికీ పవిత్రమైన రాఖీ కట్టి, వారి ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. సోదరులు రాఖీ కట్టిన అక్కలకు బహుమతులు అందజేస్తూ, ఎల్లప్పుడూ రక్షణ వలయంలా ఉండబోతామనే హామీ ఇచ్చారు. పెద్దలు పిల్లలకు పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, రాఖీ అనేది కేవలం ఒక నూలు దారముకాదు, అది మనసుల బంధాన్ని బలపరచే పవిత్రమైన సంకేతం అని చెప్పారు. చిన్నారులు ఆట పాటలతో, నవ్వులతో అందరినీ అలరించారు. సాయంత్రం వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, కుటుంబ సమూహ ఫొటోలు, చర్చలు సాగి, పండుగ సందడి మరింత ఉత్సాహాన్ని నింపింది. చివరగా, అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ "మన బంధాలు ఇలాగే తరతరాలకు నిలవాలి" అని అందరూ ఆకాంక్షలు వ్యక్తం చేశారు.



## ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మీ జన్మదిన వేడుకలు

**మునుగోడు, విశాలభారతి:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలను శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బనబోయిన రాము యాదవ్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ, మునుగోడు మండల యూత్ అధ్యక్షులు బెల్లి పూర్ణచందు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాగర్ల లింగస్వామి చెరుకుపల్లి వెంకన్న, జనిగల ముత్యాలు,సాగర్, గ్రెగొరీ, తీర్పారి ఆంజనేయులు, తిగుల్ల స్వామి, రసమల్ల వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న, కట్కూరి మహేష్,లవ్ కుమార్, ఈద పవన్, దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

### వల్లూరి ఫౌండేషన్ ఇండియా కార్యదర్శి పడమటింటి యేసుపాదం

**దేవరుప్పుల, విశాలభారతి:** వివిధ రంగాలలో ప్రతిభావంతులైన వారికి వల్లూరి ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాసరావు సమక్షంలో అవార్డుల ఎంపిక జరుగుతున్నట్లు వల్లూరి ఫౌండేషన్ ఇండియా సెక్రెటరీ దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన పడమటింటి యేసుపాదం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఈనెల 17న రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క ఎమ్మెల్సీ విజయశాంతి ఓయు ప్రొఫెసర్ కాసిం సినీ ప్రముఖులు బాబు మోహన్ అలీ సుమన్ తదితర ప్రముఖులు పాల్గొని అవార్డులను అందజేస్తారని తెలిపారు. సామాజిక, సేవా పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా రంగం, కళ, విద్య, వైద్యం, వ్యాపారం, సంగీతం, సాహిత్యం, నృత్యం తదితర రంగాలలో సదిభావంతులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.